TIMES OF VARTHA (10-09-2024)MAAADD_times of varha main (13-2).qxd 9/10/2024 6:23 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | మంగళవారం, 10- సెప్టెంబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 42 | పేజీలు 08 | వెల : 6/-


## యూఏఈ అణుశక్తికి భారత్ సహకారం

- యూఏఈ అణుశక్తికి భారత్ సహకారం
- యువరాజు అల్ నహ్యాన్‌తో మోదీ చర్చలు
- నాలుగు కీలక ఒప్పందాలపై సంతకాలు



**న్యూఢిల్లీ :** అణుశక్తి రంగంలో యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్(యూఏఈ)కి భారత్ సహకారం అందించనుంది. యూఏఈతోపాటు.. అరేబియా ద్వీపకల్పంలో మొట్టమొదటి అణుశక్తి కేంద్రం అయిన బరాకా న్యూక్లియర్ పవర్ ప్లాంట్ నిర్వహణ, ఆపరేషన్స్‌కు.. ఎమిరేట్స్ న్యూక్లియర్ ఎనర్జీ కంపెనీ(ఈఎన్ఈసీ)కి న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్‌పీసీఐఎల్) సహకరించనుంది. సోమవారం ఢిల్లీలో యూఏఈ యువరాజు షేక్ ఖాలెద్ బిన్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్, భారత ప్రధాని మోదీ మధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా ఈఎన్ఈసీ, ఎన్‌పీసీఐఎల్ ఈ మేరకు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశాయి. అదేవిధంగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్(ఐఓసీఎల్)కు ఎల్ఎన్‌జీని సరఫరా చేసేందుకు అబుధాబి జాతీయ చమురు కంపెనీ(ఏడీఎన్ఓసీ)తో భారత వ్యూహాత్మక పెట్రోలియం నిల్వల సంస్థ(ఐఎస్‌పీఆర్ఎల్) ఒప్పందం కుదుర్చుకుంది. అబుధాబి ఆన్‌షోర్ బ్లాక్-1కు సంబంధించి ఉర్జా భారత్-ఏడీఎన్ఓసీ మధ్య.. భారత్‌లో ఫుడ్‌పార్క్‌ల అభివృద్ధికి గుజరాత్ ప్రభుత్వానికి, అబుధాబి డెవల్‌పమెంటల్ హోల్డింగ్ కంపెనీ పీజేఎస్‌జీ(ఏడీక్యూ)తో ఒప్పందాలు జరిగాయి. ఈ సమావేశం అనంతరం ఇరువురు నేతలు ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌కు చేరుకున్నారు. అక్కడ మహాత్ముడి సమాధి వద్ద నివాళులు అర్పించారు. ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో బస చేసిన యూఏఈ యువరాజు రాష్ట్రపతి ముర్ముతో భేటీ అయ్యారు. మంగళవారం ఆయన ముంబైలో జరగనున్న బిజినెస్ ఫోరంలో పాల్గొంటారు.

## నేతన్నలకు రూ.30 కోట్ల రుణమాఫీ

- రూ. 280 కోట్ల బకాయిలు విడుదల
- చేతివృత్తులు, కులవృత్తులకు చేయూత
- చేనేత సహకార సంఘాలకు త్వరలో ఎన్నికలు
- సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్ మహిళలకు కోటీ 30 లక్షల చీరలు
- ఐఐహెచ్‌టీ ఇనిస్టిట్యూట్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు

: ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"నేతన్నలకు చెందిన రూ. 30 కోట్ల రుణాలను మాఫీ చేస్తున్నాం. వారి కండ్లల్లో ఆనందం చూడాలని రూ.290 కోట్ల బకాయిలు విడుదల చేశాం. గతంలో ఆర్భాటం, సినీ తారల తళుకు బెళుకులు తప్ప.. నేతన్న ఆత్మ గౌరవంతో బతికే పరిస్థితి లేదు. బీఆర్ఎస్ సర్కార్ బతుకమ్మ చీరల బకాయిలను చెల్లించకుండా ఆలస్యం చేసింది. కానీ మేం వాటిని చెల్లించి రాజకీయాలకతీతంగా సిరిసిల్ల కార్మికులను ఆదుకున్నాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. చేనేత రంగంలో ఆధునిక శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టీ)ని సోమవారం హైదరాబాద్‌లోని లలిత కళాతోరణంలో వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 63 లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఏడాదికి రెండు చొప్పున కోటి 30 లక్షల చీరలను బతుకమ్మ చీరల స్థానంలో ఆర్డర్ ఇవ్వనున్నట్టు చెప్పారు. రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలకు త్వరలో ఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడించారు. రైతన్న ఎంత ముఖ్యమో కాంగ్రెస్ ప్రభుత్వానికి నేతన్న కూడా అంతే ముఖ్యమని వ్యాఖ్యానించారు. "గత సర్కార్ పదేండ్ల కాలంలో ఈ సంస్థ ఏర్పాటుపై ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఫలితంగా తెలంగాణకు చెందిన విద్యార్థులు ఐఐహెచ్‌టీలో చేరాలంటే ఒడిశా, ఏపీకి వెళ్లాల్సిన పరిస్థితి. కాంగ్రెస్ సర్కార్ అధికారం చేపట్టిన వెంటనే దీనిపై దృష్టి సారించి యుద్ధ

మిగతా 7లో..



## తేలని బీమా ప్రీమియంల తగ్గింపు

**జీఎస్టీ నిర్ణయం వాయిదా**

**నవంబర్‌లో మళ్లీ భేటీ**

**జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**

**ఢిల్లీ :** జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వాయిదా పడింది. నవంబర్‌లో జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో దీనిపై నిర్ణయం వెలువడనుంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతత్వంలో భేటీ అయిన 54వ జీఎస్టీ మండలి.. ఈ అంశంపై మంత్రుల బందాన్ని ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఇదే భేటీలో క్యాన్సర్ ఔషధాలు, స్నాక్స్‌పై జీఎస్టీ తగ్గిస్తూ నిర్ణయం వెలువడింది. కౌన్సిల్ సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి ఈ వివరాలను వెల్లడించారు. జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీని రద్దు చేయాలన్న డిమాండ్లపై జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలోనే నిర్ణయం వెలువడుతుందని అందరూ ఆశించారు. దీనిపై సుదీర్ఘంగా చర్చించిన మండలి.. మంత్రుల బందానికి ఆ బాధ్యతను అప్పగించింది. బీహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి నేతత్వంలో జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై ఏర్పాటైన మంత్రుల బందానికే ఈ బాధ్యతను కట్టబెట్టింది. కొంతమంది కొత్త సభ్యులు ఈ బందంలో చేరతారని, అక్టోబర్ చివరి నాటికి నివేదిక సమర్పిస్తారని నిర్మలా సీతారామన్ తెలిపారు. దీనిపై నవంబర్‌లో జరిగే భేటీలో నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. క్యాన్సర్ ఔషధాలపై ప్రస్తుతం 12 శాతంగా ఉన్న జీఎస్టీ రేటును 5 శాతానికి తగ్గిస్తూ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. స్నాక్స్‌పై 18 శాతం నుంచి 12 శాతానికి జీఎస్టీని తగ్గిస్తున్నట్లు మంత్రి తెలిపారు. 2026 మార్చి తర్వాత జీఎస్టీ పరిహార సెస్సు కొనసాగించాలా? వద్దా? అనే అంశంపైనా మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ, ఆన్‌లైన్ గేమింగ్‌పై జీఎస్టీ అంశాలపైనా చర్చించినట్లు పేర్కొన్నారు.

## నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోండి

**పార్టీ ఫిరాయింపులపై విచారణ షెడ్యూల్ వెల్లడించాలి**

**అసెంబ్లీ కార్యదర్శికి హైకోర్టు ఆదేశం**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :




పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటుకు సంబంధించిన పిటిషన్లపై హైకోర్టు చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. బీఆర్ఎస్ తరపున గెలుపొందిన కొద్దిరోజులకే కాంగ్రెస్ పార్టీలో చేరిన ముగ్గురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసేలా అసెంబ్లీ కార్యదర్శికి ఉత్తర్వులు జారీ చేయాలన్న పిటిషన్లను హైకోర్టు అనుమతించింది. అనర్హత వేటు వేయాలనే పిటిషన్లను స్పీకర్‌కు నివేదించాలని అసెంబ్లీ కార్యదర్శికి ఉత్తర్వులు జారీ చేసింది. ఆ పత్రాలు అందిన తర్వాత నాలుగు వారాలకు ఆ పిటిషన్లపై స్పీకర్ తగిన నిర్ణయం తీసుకోవాలని తీర్పు వెలువరించింది. స్పీకర్ ఏ నిర్ణయం తీసుకున్నదీ అసెంబ్లీ కార్యదర్శి స్థాయి నివేదికను హైకోర్టు రిజిస్ట్రీకి సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఆ స్టేటస్ రిపోర్టును పరిశీలించాక అవసరమైతే తాము సుమోటోగా తిరిగి విచారణ చేపడతామని ప్రకటించింది. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో స్పీకర్‌కు కోర్టులు ఉత్తర్వులు జారీ చేయరాదంటూ న్యాయ శాఖ, ఫిరాయింపుదారులు వాదనలు వినిపించిన నేపథ్యంలో హైకోర్టు, పైవిధమైన తీర్పును వెలువరించింది. హైకోర్టు కూడా నేరుగా స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేయకుండానే పిటిషనర్ల అభ్యర్థనను ఆమోదించింది. అసెంబ్లీ కార్యదర్శికి ఉత్తర్వులను జారీ చేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి విజరుసేన్‌రెడ్డి సోమవారం తీర్పు వెలువరించారు. స్పీకర్ నిర్ణయం తీసుకోకుండా కాలం వెళ్లబుచ్చుతుంటే, కోర్టులు చూస్తూ కూర్చోబోవనీ, ఐదేండ్ల పదవీ కాలం ముగిసే వరకు స్పీకర్ నిర్ణయం తీసుకోని పక్షంలో ప్రజాస్వామ్యానికి విలువ ఏముంటుందనే సందేహాన్ని న్యాయమూర్తి లేవనెత్తారు. కేశమ్ మెఘాచంద్ కేసులో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఇలాంటి విషయంలో కాలయాపనకు ఆస్కారం ఇవ్వకూడదని చెప్పారు. అందుకే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పార్టీ ఫిరాయింపుల వ్యవహారంపై విచారణకు స్పీకర్ కార్యదర్శి షెడ్యూల్‌ను ప్రకటించాలని ఆదేశించారు. శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున ఎన్నికై కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి (స్టేషన్‌ఘన్‌పూర్), దానం నాగేందర్ (ఖైరతాబాద్), తెల్లం వెంకట్రావు (భద్రాచలం)లపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కెపి వివేకానంద ఏప్రిల్ 24న పిటిషన్లు దాఖలు చేశారు. దానంపై అనర్హత వేటు వేయాలంటూ బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి మరొకరు వేర్వేరుగా రెండు వ్యాజ్యాలను దాఖలు చేశారు. వీటిపై హైకోర్టు సుదీర్ఘంగా లోతుగా విచారణ జరిపింది. గత నెల 10న తీర్పును రిజర్వు చేసి ఇప్పుడు కీలకమైన తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఈ వ్యవహారాన్ని ఇంతటితో ముగించకుండా స్పీకర్ కార్యాలయం తగిన విచారణ షెడ్యూల్ ప్రకటించని పక్షంలో తిరిగి విచారణ చేస్తామని చెప్పింది. పిటిషన్లపై విచారణను మూసేస్తున్నట్టుగా ప్రకటించింది.

మిగతా 5లో..

## పిఏసి చైర్మన్‌గా అరికెపూడి గాంధీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :







రాష్ట్రం లో మూడు కమిటీలు ఏర్పాటు చేస్తూ శా సనసభ ఉత్తర్వులు జారీ చేసింది. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ(పిఏసి) చైర్మన్‌గా ఎం ఎల్ఏ అరికెపూడి గాంధీ, ఎస్టిమేషన్ క మిటీ(అంచనాల కమిటీ) చైర్మన్‌గా ఎన్. పద్మావతిరెడ్డి, పబ్లిక్ అండర్ కమిటీ చై ర్మన్‌గా కె.శంకరయ్యను నియమిస్తూ శా సనసభ కార్యదర్శి వి.నరసింహాచార్యు లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మూడు కమిటీలకు కలిపి ఒక్కో కమిటీలో 12 మంది చొప్పున సభ్యులను నియమించారు. పిఏసి సభ్యులుగా ఎంఎల్ఏలు వేముల ప్రశాంత్‌రెడ్డి, గంగుల కమలాకర్, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రామ్‌రావు పవార్, అబ్దుల్లా బలాలా, కూనంనేని సాంబశివరావు, ఎంఎల్‌సిలు టి.జీవన్‌రెడ్డి, టి.భానుప్రసాద్‌రావు, ఎల్.రమణ, సత్యవతి రాథోడ్ నియామకం కాగా, అంచనాల కమిటీ సభ్యులుగా ఎంఎల్ఏలు సునీతా లక్ష్మారెడ్డి, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాగంటి గోపీనాథ్, సిహెచ్ విజయరామారావు, కోరం కనకయ్య, రాందాస్ మాలోతు, యశస్విని మామిడాల, పి.రాకేష్‌రెడ్డి, ఎంఎల్‌సిలు ఎంఎస్ ప్రభాకర్‌రావు, సుంకరి రాజు, టి.రవీందర్‌రావు, వి.యాదవరెడ్డి నియమితులయ్యారు. అలాగే పబ్లిక్ అండర్‌టేకింగ్ కమిటీ సభ్యులుగా ఎంఎల్ఏలు సబితా ఇంద్రారెడ్డి, కె.పి.వివేకానంద, వేముల వీరేశం, కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, రాజాసింగ్, పటోళ్ల సంజీవరెడ్డి, లక్ష్మికాంతరావు, కౌసర్ మోహి యుద్దిన్, ఎంఎల్‌సిలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శేరి సుభాష్‌రెడ్డి, తాత మధుసూదర్, మిర్జా రియాజుల్ హసన్‌లు నియమితులయ్యారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
10-09-2024


## పంట నష్ట సర్వే




టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

ఇటీవల భారీ వర్షాలకు నష్టపోయిన మండలంలోని మున్నేరు పరివాహక ప్రాంతమైన చిన్న మండవ గ్రామంలో వరి పైరు పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ ,నాగులవంచ వ్యవసాయ విస్తరణ అధికారి కళ్యాణి పరిశీలించారు. వర్షం సైతం లెక్కచేయకుండా వ్యవసాయ అధికారులు పంట పొలాలను పరిశీలిస్తున్నారు. కార్యక్రమంలో ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకుల నివాళి




టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

నాగులవంచ సిపిఎం పార్టీ సీనియర్ కార్యకర్త బైరు కృష్ణ అనారోగ్య కారణంగా మరణించాడు. ఈరోజు నాగులవంచ గ్రామంలో బైరు కృష్ణ దశదినకర్మకు నాగులవంచ సిపిఎం పార్టీ నాయకులు తన్నీరు పాపయ్య, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు సామినేని రామారావు , సిపిఎం పార్టీ నాగులవంచ గ్రామ సెక్రటరీ ఆలస్యం రవి ,సిపిఎం పార్టీ సీనియర్ నాయకులుమునుకుంట్ల సుబ్బారావు , చింతకాని మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ,చింతకాని రైతు సంఘం అధ్యక్షులు తోటకూరి వెంకట నర్సయ్య,సిపిఎం పార్టీ కార్యకర్తలు ,సానుభూతిపరులు హాజరై బైరికృష్ణ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

మండల పరిధిలోని మత్కేపల్లి గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కచే సిఫార్సు చేయబడిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మత్కేపల్లి గ్రామానికి చెందిన చింతల నవీన్ 13,500 గరుపాకుల సైదమ్మ 23,500 బండి కొండలరావు 13,500 మండల కాంగ్రెస్ నాయకుల చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో చింతకాని మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంచం కోటేశ్వరరావు సొసైటీ డైరెక్టర్ వలమల రామారావు, బండి ఉపేందర్, గోద ప్రసాద్, బండి నాగేశ్వరరావు, గరుపాకుల నవీన్, గరుపాకుల యలగొండ మొదలగువారు పాల్గొన్నారు.

## విద్యుత్ ఆర్టిజన్ జేఏసీ నూతన కార్యవర్గం ఏర్పాటు



### చైర్మన్ గా సుజాయత్ అలీ, కన్వీనర్ గా గంగాధర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని విద్యుత్ ఆర్టిసన్ ఐక్య కార్యాచరణ కమిటీ నూతనంగా ఏర్పాటయింది. ఇందులో జిల్లా కమిటీ తోపాటు నిజామాబాద్ డివిజన్, ఆర్మూర్ డివిజన్, డిచ్ పల్లి డివిజన్, బోధన్ డివిజన్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాలుగు డివిజన్ ఆర్టిసన్ కార్మికుల ఏకగ్రీవ తీర్మానంతో జిల్లా చేర్మెన్ గా సుజైత్ అలీ, కన్వీనర్ గా బట్టు గంగాధర్, వైస్ ప్రెసిడెంట్ గా యన్నం థామస్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్. నరేష్, క్యాషియర్ గా షేక్ అసిఫ్, డివిజన్ ల వారీగా నిజామాబాద్ డివిజన్ చేర్మెన్ గా రతన్ సింగ్, కన్వీనర్ గా కార్తీక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా అజరోదిన్, ఆర్మూర్ డివిజన్ చైర్మన్ గా జంబూక గంగ స్వామి, కన్వీనర్ గా సత్తాని సురేష్, వర్కింగ్ ప్రసిడెంట్ గా రాజేందర్, డిచ్ పల్లి డివిజన్ చైర్మన్ గా రవీందర్, కన్వీనర్ గా రామ్ ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బేలసింగ్, బోధన్ డివిజన్ చైర్మన్ గా సుమన్, కన్వీనర్ గా నవీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా అంజాద్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తమ సమస్యలపై చర్చించి ఒకే రూల్ ఒకే సంస్థ ఏపీ ఎస్సీబీ రూల్స్ ఆర్టిసన్ కార్మికుల వార్తింప చెయ్యాలని ముక్తకంఠంతో నినాదాలు చేశారు. దీంతో సమావేశం మారుమోగింది. తమ సమస్యల పరిష్కారం కోసం సభ్యులంతా డివిజన్ల వారీగా జిల్లా వ్యాప్తంగా ఏకతాటిపైకి వచ్చి సమస్యలను పరిష్కరించుకునేందుకు నడుం బిగించాలని తీర్మానించారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా కమిటీ తో పాటు డివిజన్ కమిటీ బాధ్యులను అభినందించారు.

# సింగంపల్లి, కంజర్‌లో ఇండ్ల స్థలాలు ఇవ్వాలి




### సిర్పూర్ లో ఇండ్ల పట్టాలు ఇవ్వాలి

### సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ప్రజాపంథా డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మోపాల్ మండలంలోని సింగంపల్లి, కంజర్ గ్రామాలలో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, అదేవిధంగా సిర్పూర్ గ్రామంలో ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎం.ఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో మోపాల్ తాహసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ డివిజన్ సహాయ కార్యదర్శి సీ. హెచ్. సాయగౌడ్ మాట్లాడుతూ.. గ్రామంలో నిరుపేదలకు 2023 సంవత్సరంలో ప్రొసిడింగ్ ఆర్డీఎస్ నెంబర్ బి/472/2023 ద్వారా 385, 390, 391 సర్వే నెంబర్ లో ఇండ్ల పట్టాలు ఇచ్చినారని తెలిపారు. కంజర్ గ్రామంలోని సర్వేనెంబర్ 6 లో లేఅవుట్ ప్లాట్లు చేసి అప్పటి రెవెన్యూ అధికారులు, అప్పటి ఎమ్మెల్యే బాజీరెడ్డి గోవర్ధన్ సమక్షంలో సుమారు 70 మంది సింగంపల్లి, దాదాపు 70 కంజర్ గ్రామంలోని పేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చారని తెలిపారు. కానీ ఇప్పటివరకు సింగంపల్లి, కంజర్ నిరుపేదలకు ఇచ్చిన పట్టాలకు ఇండ్ల స్థలం చూపెట్టకపోవడం సిగ్గుచేటన్నారు. వెంటనే ఇచ్చిన పట్టాలకు ఇండ్ల స్థలం చూపెట్టి ఇల్లు నిర్మించుకోవడానికి పది లక్షల ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 13 సంవత్సరాలుగా సిర్పూర్ గ్రామంలో దాదాపు 55 నిరుపేద కుటుంబాలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని తెలిపారు. కానీ ఇప్పటివరకు ఇళ్ల పట్టాలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. వెంటనే ఇండ్ల స్థలాలకు ఇండ్ల పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ప్రతి ఒక్కరికి పది లక్షల ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా చాలీచాలని వసతులతో జీవిస్తున్న ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ ప్రజాపంథా మోపాల్ మండల కార్యదర్శి దండు గంగమల్లు, మండల సహాయ కార్యదర్శి మంగళ్ పాడ్ నారాయణ, ప్రజాపంథా నాయకులు సిర్పూర్ ఎర్రన్న, దప్పు గంగాధర్, పివైఎల్ డివిజన్ కార్యదర్శి దండు మహేష్, మహిళా సంఘం నాయకులు అమూల్య, లలిత, పి.డి.ఎస్.యు. జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, సిర్పూర్, సింగంపల్లి, కంజర గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతీ జీపీ ఫాగింగ్ యంత్రాలను వినియోగించాలి : ఎంపీడీఓ శంకర్



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

గ్రామలల్లో విషజ్వరాలు ప్రబలుతున్నందున ప్రతీ గ్రామపంచాయతీ ఫాగింగ్ యంత్రాలను వినియోగించాలని, పరిసరాల పరిశుభ్రతకు, నీటి ట్యాంకుల శుభ్రపరచేందుకు బ్లీచింగ్ పౌడర్ ను వినియోగించాలని ఎడపల్లి ఎంపీడీఓ శంకర్ సూచించారు.దోమల బెడద నివారించడానికి మండలంలోని 17పంచాయతీలకు ఫాగింగ్ యంత్రాలు మంజూరయ్యాయి.దీనిలో భాగంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శంకర్ ఆయా జీపీల సెక్రెటరీ లకు ఫాగింగ్ యంత్రాలను అందజేశారు.అలాగే గ్రామ పంచాయతీకి మూడు బస్తాల చొప్పున బ్లీచింగ్ పౌడర్, దోమల నివారణ స్ప్రే మందులను పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఎంపీడీఓ శంకర్ మాట్లాడుతూ... దోమల నివారణకు యుద్ధప్రాతిపదికన ఫాగింగ్ యంత్రాలు పంపిణీ చేయడం జరిగిందని,ఇటీవల జిల్లా అడిషనల్ కలెక్టర్ అంకిత్ ఎడపల్లి మండలాన్ని సందర్శించిన నేపథ్యంలో గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా కేసులు నమోదవుతున్న విషయాన్ని తెలుసుకున్న ఆయన గ్రామాల్లో దోమల నివారణకు పరిసరాల పరిశుభ్రత కు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.ఈ క్రమంలో సోమవారం ఫాగింగ్ యంత్రాలను, బ్లీచింగ్ పౌడర్ ఆయా జీపీలకు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు.అలాగే మంచినీటి ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రం చేయించాలని సూచించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ మన్మోహన్ శర్మ, గ్రామపంచాయతీ కార్యదర్శుల యూనియన్ ఎడపల్లి మండల అధ్యక్షులు ఉదయ్ భాస్కర్,సాయికుమార్, గంగాధర్, శ్రీనివాస్, రాజేందర్, నాగరాజు, రాములు, ప్రేమ్ దాస్, పద్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ వైద్యులు డాక్టర్ నాదెండ్ల కిషోర్‌కు ఘన నివాళి



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

బోనకల్ గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ నాదెండ్ల కిషోర్ కుమార్ ప్రధమ వర్ధంతి సందర్భంగా సోమవారం బోనకల్ గ్రామంలోని వారి స్వగృహంలో స్నేహితులు,అభిమానులు ఘనంగా నిర్వహించారు.వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా తెల్లాకుల శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి బానోతు కొండ లు మాట్లాడుతూ వైద్యుడిగా బోనకల్ ప్రజలకు కిషోర్ కుమార్ చేసిన సేవలను కొనియాడారు. పేదవారికి అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించి ప్రజల మనసుల్లో నిలిచారని కొనియాడారు. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా హైదరాబాదులో స్థిరపడిన తర్వాత కూడా బోనకల్ గ్రామానికి తమ సేవలను అందించటానికి ప్రతినెల వారి సతీమణి నాదెండ్ల అరుణకుమారి పేరుతో వైద్య శిబిరాన్ని నిర్వహించి ప్రతినెల సుమారు 200 మంది రోగులకు ఉచితంగా వైద్యంతో పాటు మందులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించే వారిని, అలాంటి వ్యక్తి మన మధ్యన లేకపోవడం చాలా విచారకరం అన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు పంతు, బంధం శ్రీనివాస్, డాక్టర్ గోపి, ఉప్పర శ్రీను, ఆవునూరి వీరయ్య, రంగ జనార్ధన్, వజ్రాల సత్యనారాయణ, మణిరాజు, వరికల్లు శివ, దొప్పసంజీవులు, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, నేరడ పున్నయ్య, భాష, బాజీ షరీఫ్, బంటు ఝాన్సీ, బొబ్బిళ్ళ యశోద, బంటు మంగమ్మ, పమ్మి నాగమణి తదితరులు నివాళులర్పించారు.

## సంస్థాన విమోచన కోసం ఉద్యమించిన కాళోజీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





హైదరాబాద్ సంస్థాన విమోచన కోసం ఉద్యమం నడిపిన కాళోజీ నారాయణ రావు ప్రజాజీవితం ఆదర్శనీయమని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ అన్నారు. కాళోజీ 110 జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవితలు, కథలు రచించి ప్రజా ఉదయమానికి పూనాదులు వేశారని కొనియాడారు. నిజామ్ ప్రజా వ్యతిరేక పాలనకు నాటి ఉద్యమ నాయకులతో పోరుబాట నిర్మించారని తెలిపారు. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో కలిసిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గా ఏర్పడిన నేపథ్యంలో ఆంధ్ర పాలకుల నిర్లక్ష్యం కారణంగా తెలంగాణ భాషకు, సంస్కృతికి, వనరులకు జరుగుతున్న నష్టం చూసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గళమెత్తిన గొప్ప వ్యక్తి అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజ్ కుమార్ సుబేదార్, ఆశా నారాయణ, పిల్లి శ్రీకాంత్, శ్రీనివాస్, సుజీత్, విజయ్ సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లి ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదానం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలో గల ఎల్లమ్మ ఆలయం వద్ద ఎడపల్లి గ్రామానికి చెందిన వెల్లిడియా పెద్ద లక్ష్మణ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తన స్వంత నిధులతో ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లిడియ పెద్ద లక్ష్మణ్ తెలిపారు.గతంలో తాను విదేశాలు ఉన్నప్పటికీ,గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎల్లమ్మ ఆలయం వద్ద ఉచిత అన్నదాన కార్యక్రమానికి తన వంతుగా అన్నదానానికి డబ్బులను విరాళంగా ఇచ్చి ఆర్థిక చేయూత నిచ్చానన్నారు. తాను విదేశాల నుండి రావడంతోనే నవరాత్రి ఉత్సవాలు మొదలు కావడం ఇందులో భాగంగా ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.ఆయనతోపాటు ఆయన కుటుంబ సభ్యులు, స్థానిక కాలనీవాసులు, భక్తులు పాల్గొని ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రజావాణికి 109 ఫిర్యాదులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 109 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్ నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సేవా గణపతికి ఘనంగా పుష్పార్చన



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సేవా గణపతికి ఘనంగా పుష్పార్చన చేయించారు. ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ కార్యాలయంలో సేవా గణపతిని నెలకోల్పుకోని సేవా గణపతి ఉత్సవ కమిటీ నిర్వహణలో 3వ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తుంది నవరాత్రుల్లో భాగంగా మూడవ రోజు పూజా కార్యక్రమాల్లో భాగంగా సేవా గణపతికి పుష్పార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కోరికలు తీర్చే సేవా గణపతిగా స్వామి వారిని 9 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యవర్గం, కార్యవర్గ సభ్యులు పాల్గోన్నారు.

# గుర్తింపు పత్రం అందుకున్న ఏఐటీయుసి

**సమస్యల పరిష్కారానికి సమావేశాలు నిర్వహించాలి**

**కొత్తగూడెం ఎమ్మెల్యే, యూనియన్ గౌరవ అధ్యక్షుడు కూనంనేని సాంబశివరావు**

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి




సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించి ఎనిమిది నెలలు గడిచిన అనంతరం సింగరేణి యాజ మాన్యం ఎట్టకేలకు సోమవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్లో ఎన్నికల్లో గెలుపొందన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)కి గుర్తింపు పత్రాన్ని అందజేసింది. ఈ కార్యక్రమానికి యూనియన్ గౌరవ అధ్యక్షుడు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తోపాటు యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు హాజరు కాగా, వారికి సింగరేణి సిఎండి బలరాం, డివైసీఎల్బి బి శ్రీనివాసులు గుర్తింపు పత్రాన్ని అంద జేశారు. అనంతరం ఎమ్మెల్యే సాంబశివ రావు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ఏఐటీయూసీకి గుర్తింపు పత్రం ఇవ్వడంతో బాధ్యత తీరానట్టు కాదని, కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి యాజమాన్యం గుర్తింపు కార్మిక సంఘంతో సమావేశాలు ఏర్పా టు చేయాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఏరియా నుండి యూనియన్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు మిట్టపల్లి శ్రీనివాస్, కేంద్ర కార్యదర్శి ఎండి అక్బర్ అలీ, బ్రాంచ్ కార్యదర్శులు శైలేంద్ర సత్యనారాయణ, మల్లేష్, ఆర్నకొండ ఆంజనేయులు, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, దాసరి తిరుపతి గౌడ్ లు పాల్గొన్నారు.

## సుదర్శన్ రెడ్డిని కలిసిన పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా నియమింపబడిన మహేష్ కుమార్ గౌడ్ హైదరాబాద్ లోని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. పిసిసి అధ్యక్షునిగా నియామకమైన సందర్భంగా కృతజ్ఞత పూర్వకంగా కలిశారు. ఆయన తోపాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యుడు ఏ. బి. శ్రీనివాస్, మిండోరా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకుల శ్రద్ధాంజలి



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

నాగులవంచ రైల్వే స్టేషన్ కాలనీ గ్రామానికి చెందిన పార్టీ క్రియాశీలక సభ్యుడు లేతాకుల నాగేశ్వరరావు తండ్రి లేత ఆకుల బసవయ్య అనారోగ్య కారణాల వలన మృతి చెందాడు. లేతాకులు బసవయ్య కి బిఆర్ఎస్ పార్టీ నాగులవంచ గ్రామ శాఖ మరియు రైల్వే స్టేషన్ కాలనీ గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ తరపున శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు. కార్యక్రమంలో నాగులవంచ గ్రామ శాఖ అధ్యక్షులు సిలువేరు సైదులు, సొసైటీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య, రైతు నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ, అంబటి వెంకటి, నాగులవంచ రైల్వే కాలనీ మాజీ సర్పంచి పరిటాల యలమంద, కోపూరి నవీన్, పువ్వాళ్ళ రాంబాబు, కొల్లి బాబు, ముప్పిడి వెంకన్న, గంధం సుధాకర్, కొరకొప్పుల బాబు, మేడ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# వరదనీటితో అలీసాగర్ రిజర్వాయర్ గేట్ ఎత్తివేత



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజాంసాగర్ లోకి వరదనీరు వచ్చిచేరడంతో ఆనీటిని అలీసాగర్ జలాశయంలోకి వదులుతున్నారు. ఈమేరకు అలీసాగర్ రిజర్వాయర్ లోకి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో అలీసాగర్ జలాశయ నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరుకుంది. దీంతో జలాశయంలోకి నీటి ఇన్ ఫ్లో పెరగడంతో అధికారులు అప్రమత్తమై అలీసాగర్ జలాశయం ఒక గేటును సోమవారం ఎత్తివేసి 400 క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేస్తున్నారు. గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు గోదావరి నదిలోకి వెళుతుందని డీఈ లోక్యనాయక్, ఇరిగేషన్ ఏఈ రాజ్యలక్ష్మి తెలిపారు. వరద నీటి ఇన్ ఫ్లో ఉన్నంత వరకు గేట్లను ఎత్తివేసి ఉంటాయని ఇన్ ఫ్లో తగ్గిన తర్వాత గేట్లని మూసివేస్తామన్నారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి



**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్**

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

ప్రజావాణి కార్యక్రమంలో సమస్యల పరిష్కారంపై అర్జీదారులు చేసుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన పొన్నం బాలకృష్ణ తనకు జైపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామ శివారులో భూమి ఉందని, ఇట్టి భూమి నుండి కొంత భాగం జాతీయ రహదారి నిర్మాణం కొరకు పోతుందని తనకు నోటీసు ఇచ్చారని, తన భూమి నివాస ప్రాంతాలలో ఉన్నందున తనకు నష్టపరిహారం ఎక్కువగా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కాలనీకి చెందిన దూపం గురువయ్య తనకు గల ఇంటిని తన అన్న కొడుకుకు కిరాయికి ఇవ్వగా తనకు తెలియకుండా మునిసిపల్ రికార్డులలో అతని పేరిట మార్చుకున్నారని, ఈ విషయమై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం దేవులవాడ గ్రామానికి చెందిన అసరెల్లి సమ్మయ్య తాను మావోయిస్టుగా ఉండి లొంగిపోయినందుకు పునరావాసం కోసం ప్రభుత్వం భూమిని ఇచ్చిందని, ఇట్టి భూమిలో తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల ఏర్పాటు చేసినందున వేరొక చోట ఇంటి నివాస స్థలము కేటాయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమిని మండల కేంద్రానికి చెందిన మురికి బీరయ్య తన తాతల నుండి వడాల శివారులో భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని, ఇట్టి భూమికి తమకు పట్ట పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం పోనకల్ గ్రామానికి చెందిన జాడి దుర్గయ్య తనకు చింతగూడెం గ్రామ శివారులో ఉన్న భూమికి నూతన పట్టా పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి పట్టణం 3వ జోన్ కు చెందిన రొడ్డ మల్లయ్య తాను గతంలో కొనుగోలు చేసి తన పేరిట పట్టా కాబడిన భూమి ధరణి పోర్టల్లో మరొకరికి వారసత్వంగా వచ్చినట్లు చూపుతోందని, ఈ విషయమై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మండల కేంద్రానికి చెందిన తన కొండ రాజేశ్వరి తన భర్త గుడిపేటలోని రాష్ట్ర ప్రత్యేక పోలీస్ బెటాలియన్ లో 15 సంవత్సరాల నుండి ఒప్పంద పద్ధతిన ఉద్యోగం చేస్తూ మరణించారని, తన కుమారుడికి కారుణ్య నియామకం కింద అర్హత మేరకు ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన కొదురుపాక లచ్చన్న తనకు గ్రామ శివారులో భూమి ఉందని, పాత పట్టా పాసుపుస్తకం కలిగి ఉన్నానని, ధరణి రికార్డులలో వివరాలు నమోదు చేసి నూతన పట్టా పాసు పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన కలకుంట్ల చంద్రశేఖర్ తాను నాలా కన్వర్షన్ కొరకు దరఖాస్తు చేసుకున్నానని, వివరాలు పరిశీలించి మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 11న అండర్-19 టేబుల్ టెన్నిస్ ఎంపిక పోటీలు

**జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి రవికుమార్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల్లో భాగంగా ఈనెల 11న అండర్ 19 జూనియర్ కాలేజీల ఉమ్మడి జిల్లాల జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవికుమార్ తెలిపారు. ఈ ఎంపికలు జిల్లా కేంద్రంలోని నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్ లో ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతాయన్నారు. ఎంపికల్లో పాల్గొనే వారు బోనఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు వెంట తీసుకొని ఉదయం 10:30 గంటలకు ఆఫీసర్స్ క్లబ్ లో రిపోర్ట్ చేయాలన్నారు.

## సబ్ కలెక్టర్‌ను కలిసిన చైర్ పర్సన్ పద్మ



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ డివిజన్ కు నూతనంగా భాద్యతలు చేపట్టిన సబ్ కలెక్టర్ వికాస్ మహతో ను బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మా శరత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, మీర్ నజీర్ అలీ, ఇమ్రాన్ లు ఉన్నారు.



## సింగరేణి ప్రాతినిధ్య హెూదా పత్రాన్ని అందుకున్న ఐఎన్టీయూసీ

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణిలో గత ఎనిమిది నెలల క్రితం నిర్వహించిన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)గుర్తింపు కార్మిక సంఘంగా గెలుపొందగా, సింగరేణి కోల్ మెన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) సింగరేణిలో పలు ఏరియాలో గెలుపొంది, ప్రాతినిధ్య హెూదాన్ని దక్కించుకుంది. సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్లో నిర్వహించిన కార్యక్రమంలో ఏఐటీయూసీ కి గుర్తింపు పత్రాన్ని అందజేయగా, ఐఎన్టీయూసీకి ప్రాతినిధ్య హెూదా పత్రాన్ని యూనియన్ సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ కు సింగరేణి సిఎండి బలరాం నాయక్, ఐఆర్ఎస్, డివైసిఎల్బి (సెంట్రల్) బి శ్రీనివాసులు అందజేశారు. డిసెంబర్ 27 2023న సింగరేణిలో సీక్రెట్ బ్యాలెట్ పద్ధతిలో ప్రతిష్టాత్మకంగా జరిగిన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో 14,178 ఓట్లతో సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల్లో 6 ఏరియాల్లో గెలవగా , దీనికి సంబంధించి రెండేళ్ల కాల పరిమితితో ఐఎన్టీయూసీ కి ప్రాతినిధ్య హెూదా పత్రాన్ని, ఏఐటియుసి గుర్తింపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి సీఎండి బలరాం మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం తో పాటు ఉత్పత్తి, ఉత్పాదకత మీద దృష్టి సారించి, సింగరేణి ఎదుగుదలకు పాలు పంచుకోవాలని కోరారు. అనంతరం ఐఎన్టీయూసీ నేత జనక్ ప్రసాద్ విజ్ఞప్తి మేరకు, కార్మిక సంఘాల నాయకులకు త్వరలోనే శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేస్తామని సీఎండీ బలరాం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా నుండి కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య లు పాల్గొన్నారు.

## జెసిఐ అలుమ్ని క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని ఇందూరు యువత కార్యాలయంలో జెసిఐ అలుమ్ని క్లబ్ ఆద్వర్యంలో 15 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. జెసిఐ అలుమ్ని క్లబ్ జోన్ చైర్మన్ జీవీఎం రాజు పంపిన సన్మాన పత్రలతో శాలువాతో నిజామాబాద్ 3 టౌన్ ఎస్సై మహేష్ చేతుల మీదుగా ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో అలుమ్ని క్లబ్ చైర్మన్ బంగారి వీర బ్రహ్మం, క్లబ్ మెంబర్ విజాయానంద్ , జోన్ కో ఆర్డినేటర్ నయాన్, పురుషోత్తం రెడ్డి, ఇందురు యువత వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్, సీఐలను కలిసిన విద్యాసంస్థల అసోసియేషన్



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ ప్రైవేట్ పాఠశాలల,కళాశాలల అసోసియేషన్ సభ్యులు అధ్యక్షుడు ముత్యాల హరికృష్ణ ఆధ్వర్యంలో బోధన్ సబ్ కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వికాస్ మహతో ను, పట్టణ సీఐ వెంకట నారాయణ ను మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం వారి కార్యాలయంలో వారికి పూల మొక్కలు అందజేశారు. శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మిద్దెల రాజు, గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్, కిషోర్, చక్రవర్తి, జయ ప్రకాష్, సురేష్,రాధాకృష్ణ, చౌడరెడ్డి, గుర్రం సంతోష్ పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నెన్నెల మండలంలోని పలు గ్రామాలకు చెందిన 33మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి నిరంతరం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీవో, నెన్నెల మండల తహశీల్దార్, ఎంపిడిఓ, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (10-09-2024)MAAADD_times of varha main (13-2).qxd 9/10/2024 6:23 AM Page 4



# సెంట్రలైజ్డ్ కిచెన్ ఆలోచనలు ఉపసంహరించుకోవాలి



## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య

## జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పాత కలెక్టర్ కార్యాలయం ధర్నా చౌక్ లో వందలాది మంది కార్మికులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు ఎన్నికల సందర్భంగా పదివేల రూపాయల వేతనండి చెల్లిస్తామని హామీ ఇచ్చి, ఈరోజు సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని తీసుకొస్తామని మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నడిపిస్తామని చెప్పడం దుర్మార్గమన్నారు. గత అనేక సంవత్సరాలుగా పేద బలహీన వర్గాలకు సంబంధించిన మధ్యాహ్న భోజన కార్మికులు వంట బిల్లులు సకాలంలో రాకపోయినా, సరైన వేతనాలు చెల్లించకపోయినా ఏనాటికైనా ప్రభుత్వం కరుణించి తమను కార్మికులుగా గుర్తిస్తారని ఇతర రంగాల కార్మికుల వలె మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు, ఇన్సూరెన్స్, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తారని, ఎదురుచూస్తున్న తరుణంలో, ఏమి కల్పించకపోగా మొత్తం కార్మికుల్ని ఇంటికి పంపే కుట్రలో భాగంగా స్వచ్ఛంద సంస్థకు సెంట్రల్ కిచెన్ పేరుతో మధ్యాహ్న భోజన పథకాన్ని అప్పజెప్పే కుట్రలు చేస్తున్నారని ఆలోచనను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐటీయూసీగా ఎంతటి పోరాటాలకైనా సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు జిల్లాలో పెండింగ్ లో ఉన్న మూడు కోట్ల రూపాయల బకాయి బిల్లులు చెల్లించాలని, కార్మికుల పట్ల హెడ్మాస్టర్ల ఉపాధ్యాయుల వేధింపులు మానుకోవాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ జిల్లాస్థాయిలో సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని బిల్లుల విషయమై రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పి. నర్సింగరావు, యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయమ్మ, టీ. చక్రపాణి, శ్యామ్ రావు, లక్ష్మి, నరేష్, గంగమణి, సునీత, లావణ్య, బాబాయి కార్మికులు పాల్గొన్నారు.

# తాగిన మత్తులో పాలవాగులో పడి వ్యక్తి మృతి





టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పట్టణంలోని కోల్ బెల్ట్ రహదారి పై గల పాలవాగులో తాగిన మత్తులో, ప్రమాదవశాత్తు పడి, వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం పట్టణంలో కలకలం సృష్టించింది. పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం, పట్టణంలోని ప్రాణహిత కాలనీకి చెందిన గాదె శ్రీనివాస్ (55) గత కొద్ది రోజులుగా తాగుడికి బానిసై , తాగిన మత్తులో అప్పుడప్పుడు కింద పడిపోయేవాడని, అదేవిధంగా అతను పాలవాగు దగ్గరలో ఉన్న మైసమ్మ ఆలయాన్ని శుభ్రం చేస్తూ, అప్పుడప్పుడు అక్కడే ఉండేవాడని తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం ఇంటి నుండి బయటకు వెళ్లిన శ్రీనివాస్ ఎంతకీ ఇంటికి రాకపోవడంతో అతని కుటుంబ సభ్యులు శ్రీనివాస్ ఎప్పుడు ఉండే మైసమ్మ గుడి సమీపానికి వెళ్లి చూడగా, గుడి పక్కన శ్రీనివాస్ చెప్పులు, గొడుగు కనిపించాయి. అవి గుర్తించిన శ్రీనివాస్ సతీమణి గాదె రమాదేవి తన భర్త తాగిన మత్తులో, ప్రమాదవశాత్తు వాగులో పడి చనిపోయినట్లు గుర్తించి, వాహనదారుల సహాయంతో డయల్ 100కు ఫోన్ చేసి, వివరాలు వెల్లడించింది. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీస్ సిబ్బంది, సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు మృతుని భార్య గాదె రమాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు

# వరద బాధితులకు మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫుడ్ ప్యాకెట్స్ పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

ఇటీవల ఖమ్మం పట్టణంలో కురిసిన భారీ వర్షాలకు మున్నేరు వరద ప్రాంతంలో తీవ్రంగా దంసలాపురం కాలనీలో ఉన్న ప్రజలు తీవ్రంగా నష్టపోవడంతో తినటానికి తిండి లేక ఉండటానికి వీలు లేక అక్కడ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు.సోమవారం నాడు మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 పైగా ఫుడ్ ప్యాకెట్స్ మరియు 150 వాటర్ బాటిల్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాగి ఫౌండేషన్ అధినేత మాగి ముఖేష్, మాగి సత్యం,పొడపాటి నాగేశ్వరరావు, పొడపాటి వినయ్,కుక్కమూడి రోహిత్,నిమ్మ తోట రాజేష్,బీరెల్లి కార్తీక్, దారెల్లి జోసఫ్,గట్టి గుండె రజిని, పొడపాటి జయమ్మ,దారెల్లి భాగ్యమ్మ,మాగి మార్తమ్మ,పొడపాటి దేవకరణ, అందోసు బుచ్చమ్మ, వంగూరి బసవమ్మ,దారెల్లి జయమ్మ, బోయిన ఆదిలక్ష్మి, మాగి ప్రశాంతి, మాగి యశ్వంత్,గట్టిగుండె విక్కీ తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్ జడ్పిహెచ్ఎస్ బాలికలకు జిల్లా స్థాయి ఖో ఖో ఛాంపియన్షిప్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ఉమ్మడి జిల్లా స్థాయి ఖో ఖో ఛాంపియన్షిప్ ను నిజామాబాద్ జిల్లా లోని రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు కైవసం చేసుకున్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల్లో భాగంగా కామారెడ్డి జిల్లా లోని పాల్వంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 14 ఖో ఖో ఛాంపియన్షిప్ జరిగింది. ఉమ్మడి జిల్లాలలోని వివిధ జట్లు ఈ టోర్నీ లో ప్రాతినిధ్యం వహించగా నిజామాబాద్ జిల్లాలోని రాంపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ వర్సెస్ సదాశివ నగర్ లోని స్ప్రింగ్ హై స్కూల్ జట్లు ఫైనల్ మ్యాచ్ లో తెలపడ్డాయి. ఇందులో రాంపూర్ జట్టు బాలికలు అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించి 5 - 8 పాయింట్ల తేడాతో ఘన విజయం సాధించి ఉమ్మడి జిల్లా స్థాయి ఖో ఖో ఛాంపియన్షిప్ ట్రోఫీ ని సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిధుల చేతుల మీదుగా ట్రోఫీనీ అందుకున్నారు. రాంపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ జట్టుకు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సి. హెచ్. రాము కోచ్ కం మేనేజర్ గా వ్యవహరించారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొండిల్ల శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా పట్టణానికి చెందిన కొండిల్ల శ్రీనివాస్ ను ఎన్నికైయ్యారు. ఈ మేరకు సోమవారం శ్రీనివాస్ కు సంఘం జిల్లా అధ్యక్షుడు ఉదారి చంద్రమోహన్ గౌడ్ నియమాక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, జిల్లాలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం బలోపేతానికి, జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో సంఘం కమిటీల ఏర్పాటుకు కృషి చేస్తానని, బిసి కులగణన జరిగేంతవరకు ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా తన నియామకానికి సహకరించిన సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ నీలకంటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు ఉదారి చంద్రమోహన్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘం పట్టణ కమిటీ అధ్యక్షునిగా గత నాలుగు సంవత్సరాలుగా కొనసాగుతున్న తనకు సహకరించిన కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఖేలో ఇండియా టైక్వాండో ఉమెన్ నేషనల్స్‌కు నేహా, అక్షర

## అభినందించిన జిల్లా జడ్జి సునీత కుంచాల



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాదు జిల్లా కేంద్రానికి చెందిన ఇద్దరు క్రిడాకారులు కిలో ఇండియా వుమన్ నేషనల్ టైక్వాండో ఛాంపియన్షిప్ కు ఎన్నికైనట్లు కోచ్ మనోజ్ కుమార్ తెలిపారు. ఇందులో సీనియర్ 57 కేజీల ఓవర్ వెయిట్ విభాగంలో చౌట్పల్లి నేహా బ్లాక్ బెల్ట్, జూనియర్ 68 కేజీల విభాగంలో వై. సాక్షి అక్షర ఎంపికయ్యారని తెలిపారు. వీరు ఈ నెల 11 నుండి 14 వరకు తమిళనాడు లోని డిండిగల్ జిల్లా కేంద్రం మల్టి పర్పస్ ఇండోర్ స్టేడియంలో పాల్గొంటారని కోచ్ మనోజ్ తెలిపారు. స్థాయిలో ప్రాతినిధ్యం వహించేందుకు తమిళనాడుకు బయలుదేరిన జిల్లా క్రీడాకారులను జిల్లా జడ్జి కుంచాల సునీత అభినందించారు. ఈ కార్యక్రమంలో టైక్వాండో జిల్లా కోశాధికారి వెంకటరమణ గౌడ్, వై. సాక్షి సంతోష్, కోచ్ మనోజ్ పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన బావులను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ పద్మావతి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



పట్టణంలోని వినాయకులు నిమజ్జనం చేసే బావులను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మా శరత్ రెడ్డి. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం బోధన్ పట్టణంలోని వినాయకులను నిమజ్జనం చేసే శక్కర్ నగర్ లోని బావి, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న బావి, పసుపు వాగు లను చైర్ పర్సన్ పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ తూము పద్మా శరత్ రెడ్డి మాట్లాడుతూ..వినాయక చవితి సందర్భంగా భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఘననాధులను ప్రతిష్టించి పదకొండు రోజులు పూజలు చేపడుతారని అన్నారు. ఈ సందర్భంగా నిమజ్జనం రోజు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా వినాయకుల బావుల వద్ద నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ తూము పద్మా అన్నారు.వినాయక నిమార్జనం దారులల్లో మొరం,లైటింగ్ ఇతర ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వినాయక మండపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు పరికరాలకు దూరంగా ఉండాలని, భక్తి శ్రద్ధలతో సంతోషంగా వినాయక నిమార్జనం జరుపుకోవాలని ఆమె సూచించారు.

# ఉమ్మడి జిల్లా స్థాయి బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ పూర్తి

## రాష్ట్రస్థాయి పోటీల కోసం సన్నద్ధ శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



నిజామాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి బాల బాలికల బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఎంపికల ప్రక్రియ పూర్తయింది. తెలంగాణ రాష్ట్ర సంఘం ఆదేశానుసారం నిజామాబాద్ బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో ఆర్మూర్ లోని విజయ్ హై స్కూల్ లో ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఎంపిక నిర్వహించారు. ఈ ఎంపికలకు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుంచి బాలుర విభాగంలో 50, బాలికల విభాగంలో 40 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. పాల్గొన్న క్రీడాకారులను జట్లుగా విభజించి బాల బాలికలకు వేరువేరుగా పోటీలో నిర్వహించారు. ఇందులో నుంచి ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులకు జిల్లా సంఘం ఆధ్వర్యంలో సన్నద్ధ శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శిక్షణ శిబిరం అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఈనెల 14, 15 తేదీలలో కూకట్పల్లి రమ్య గ్రౌండ్స్ సికింద్రాబాద్ లో జరిగే 43వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలకు పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడు మానస గణేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత, సంఘం ప్రధాన కార్యదర్శి బి. శ్యామ్ కోశాధికారి రాజేశ్వర్, సంఘ సభ్యులు సురేష్ , గీత, వ్యామ ఉపాధ్యాయులు నరేంద్ర చారి, మాధురి, సాయిలు, సాయినాథ్ , యాసీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాష కాళోజీ కవిత




## హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

ప్రజల భాషలో సాహిత్య సృష్టి ప్రజా చైతన్యానికి దోహదపడుతుందని ప్రజా కవి కాళోజి “నా గొడవ” పుస్తకం చదివితే అర్థమవుతుందని హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ అన్నారు. సోమవారం సాయంత్రం కేర్ డిగ్రీ కళాశాలలో సంస్థ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ భాషా దినోత్సవం కాళోజీ జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈరోజు కాళోజి జయంతిని పురస్కరించుకొని ఆయన రాసిన నా గొడవ లోని కవితల్ని హరిదాసభ్యులు పఠించి కాళోజికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రతి ఇంటిలో కనబడి పెద్దమనిషి లాగా కాళోజి కవిలోకానికి దిశా నిర్దేశం చేస్తాడని అన్నారు., మల్లవరపు చిన్నయ్య, పోతులూరి లక్ష్మణ్, ప్రసిద్ధ గాయకుడు సిరిపలింగం, నక్షత్రం సత్యనారాయణ స్వామి, కొయ్యాడ శంకర్, కొమిరిశెట్టి నాగరాజు, మఠం సుజాత, సందేశ్ తదితరులు పాల్గొని కాళోజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

# ఘనంగా పిట్ల కృష్ణ మహరాజ్ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



మల్లారం లింగేశ్వర గుట్ట ఆశ్రమ వ్యవస్థాపకులు బాలయోగి పిట్ల కృష్ణ మహరాజ్ జన్మదిన పురస్కరించు కొని ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామ భక్తులు సోమవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈమేర కు గ్రామ శివారులోని శివాలయంలో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం వడ్డేపల్లి ప్రాథమిక పాఠశాలలో,ఎడపల్లి మండల కేంద్రంలోని ఎస్సి హాస్టల్ లో విద్యార్థుల కు పెన్నులు, బుక్కులు, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాజు, అశోక్ గౌడ్, రాజుకుమార్,యాదగిరి, ప్రసాద్, భూమయ్య, గంగాధర్, నరేందర్, సందీప్, ప్రదీప్,ఆంజనేయులు, ప్రధానో పాధ్యాయులు,టీచర్లు, పిల్లలు,తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోండి

(మొదటి పేజీ తరువాయి)..

## మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలి : పిటిషనర్లు

‘పదో షెడ్యూల్‌ను ఉల్లంఘించిన వ్యక్తులను అనర్హులుగా ప్రకటించాలనే రాజ్యాంగ లక్ష్యానికి కట్టుబడి ఉండాలంటే, ఫిర్యాదు చేసిన తేదీ నుంచి మూడు నెలల వ్యవధిలో స్పీకర్ ముందు దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై తుది నిర్ణయాన్ని వెలువరించాలి. లోక్‌సభ, అసెంబ్లీల కాల పరిమితి ఐదేండ్లు మాత్రమే. కాలపరిమితి అయ్యే వరకు పార్టీ ఫిరాయింపుల పిటిషన్లపై నిర్ణయం తీసుకోకుండా పెండింగ్‌లో ఉంచడం రాజ్యాంగ స్ఫూర్తిని నీరుగార్చమే. కాలయాపన చేయకుండా తగిన సమయంలో తుది నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు గతంలో తీర్పు వెలువరించింది. మెజారిటీ ఉన్న పార్టీ తరఫు వ్యక్తి స్పీకర్ అవుతారు. అధికార పార్టీకి వ్యతిరేకంగా స్పీకర్ నిర్ణయం తీసుకోకుండా పదవీ కాలం ముగిసే ఐదేండ్ల వరకు పెండింగ్‌లో ఉంచడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. కైశమ్ మేఘచంద్ర సింగ్ వర్సెస్ స్పీకర్ ఆఫ్ మణిపూర్ కేసులో స్పీకర్ రాజకీయ విధేయత కారణంగా పక్షపాత వైఖరిని సుప్రీంకోర్టు ఎత్తిచూపింది. ఆ విధంగా చేయడం ప్రజాస్వామ్యానికి ముప్పుఅని ఆందోళన వ్యక్తం చేసింది. అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునే అధికారాన్ని ఒక పార్టీ నుంచి ఎన్నికవుతున్న స్పీకర్ వద్ద ఉంచాలా.. వద్దా.. అనేది పార్లమెంట్ పునరాలోచన చేయాల్సిన అవసరం కూడా ఉంది. ఈ మేరకు సుప్రీంకోర్టు సూచన చేసింది.

TIMES OF VARTHA (10-09-2024)MAADD_times of varha main (13-2).qxd 9/10/2024 6:23 AM Page 5



# ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తెలంగాణా కవి కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా ఎడపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాల్లోని గవర్నమెంట్, ప్రైవేట్ స్కూళ్లలో టీచర్లు,స్టూడెంట్స్ కాళోజీ నారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈసందర్భంగా పలువురు ప్రధానో పాధ్యాయులు మాట్లాడుతూ.. .ప్రజాకవిగా పేరుపొందిన కాళోజీ నారాయణరావు 1939లో హైదరాబాద్లో హైకోర్టుకు అనుబంధంగా ఉన్న లా కళాశాల నుంచి న్యాయశాస్త్రంలోపట్టాపొందారని,1930 నుంచే కాళోజీ గ్రంథాలయోద్యమంలో ఎంతో చురుగ్గా పాల్గొన్నా రన్నారు.సత్యాగ్రహోద్యమంలో పాల్గొని 25 సంవత్సరాల వయసులో జైలుశిక్ష అనుభవించారని. గొప్ప ఉద్యమకారులతో కలిసి కాళోజీ అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. విద్యార్థి దశలోనే నిజాం ప్రభుత్వ నిషేధాజ్ఞలను ఉల్లంఘించి వరంగల్లులో గణపతి ఉత్సవాలు నిర్వహించారని, తెలంగాణలో అక్షరజ్యోతిని వ్యాపింపజేయాలన్న తపనతో ఆంధ్ర సారస్వత పరిషత్తును స్థాపించిన ప్రముఖుల్లో కాళోజీ ఒకరని పేర్కొన్నారు. రజాకార్ల దౌర్జన్యాన్ని ప్రతిఘటిస్తూ 1945లో పరిషత్తు ద్వితీయ మహాసభలను దిగ్విజయంగా నిర్వహించడంలో కాళోజీ ప్రదర్శించిన చొరవ, ధైర్యసాహసాలను కొనియాడారు.వరంగల్ కోటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడానికి ప్రయత్నించినందుకు ఆయనకు నగర బహిష్కరణశిక్ష విధించారని. స్వరాజ్య సమరంలో పాల్గొని ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు బహిష్కరణకు గురైనప్పుడు, వారిని నాగపూర్ విశ్వవిద్యాలయంలో చేర్పించి ఆదుకోవడంలో కాళోజీ పాత్ర అనన్యమని కీర్తించారు. అలాగే 1953లో తెలంగాణ రచయితల సంఘం ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యారని,1958లో ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి శాసన మండలికి ఎన్నికయ్యారన్నారు.సామాన్యుడే నా దేవుడని ప్రకటించిన కాళోజీ నవంబర్ 13,2002న తుదిశ్వాస విడిచారని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## క్ల్వారి టెంపుల్ ఖమ్మం రూరల్ ..



### నాయుడుపేట ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త-ఖమ్మం

ఖమ్మం పట్టణ పరిసర ప్రాంతాలలో వరద బాధితులను ఆదుకోవడానికి కల్వరి టెంపుల్ వ్యవస్థాపకులు దైవజనులు డా. పి. సతీష్ కుమార్ సార్ ముందుకొచ్చారు . వరద బాధితుల్లో ఎవరైతే నిరాశ్రయులై కనీసం తినడానికి కూడా ఆహారం లేక ఇబ్బంది పడుతున్నారో వారికి ఒక్కో కుటుంబానికి పది రోజులకు సరిపడ నిత్యవసర సరుకులు అనగా బియ్యం , ఉప్మా రవ్వ , గోధుమ పిండి , మంచి నూనె , కంది పప్పు , ఉప్పు , పసుపు , కారం , చింతపండు , తాలింపు గింజలు ఒక కిట్ గా తయారు చేసి ఉచితంగా అందజేస్తున్నారు . ఈ కార్యక్రమంలో కల్వరి టెంపుల్ స్థానిక సేవకులు శ్రీనివాస్ , కాశీ , సుధాకర్ మాట్లాడుతూ వరద బాధితుల్లో కల్వరి టెంపుల్ హెల్ప్ లైన్ కి ఫోన్ చేసిన వారికి నేరుగా వారి గృహానికి వెళ్లి ఈ సరుకులు అందజేస్తున్నాము అని తెలియజేశారు . ఆపద ఏదైనా కష్టంలో ఉన్నవారికి కుల , మత , ప్రాంతీయ తారతమ్య బేధం లేకుండా ప్రజలందరినీ ఆదుకోవడంలో దైవజను డా. పి. సతీష్ కుమార్ ఎల్లప్పుడు ముందుంటున్నారని వారు తెలియజేశారు . గతంలో కూడా కరోనా లాక్ డౌన్ సమయంలో వేల కుటుంబాలకు నెల రోజులకు సరిపడ నిత్యవసర సరుకులు ఉచితంగా అందించి వారిని ఆదుకున్నారు .

## పీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ ఎన్నిక పట్ల హర్షం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ ను నియమించడం పట్ల ఎడపల్లి మండలానికి చెందిన గౌడ సంఘం నాయకులు నటరాజ్ గౌడ్, సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం నటరాజ్ గౌడ్ మాట్లాడుతూ... తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని పిసిసి అధ్యక్షులుగా నియమించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, తోపాటు సోనియమ్మకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ప్రభుత్వం తాటి చెట్టు ఎక్కే ప్రతి కార్మికునికి సేఫ్టీ మేకులు అందజేయాలని,అలాగే పనిముట్లను,మోపెడ్ బైకులను అందజేయాలన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి నాయకుడుగా ఎదిగిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను ఎంపిక చేయడం సంతోషంగా ఉందని అన్నారు.

## తెలంగాణ భాషకు పట్టం కట్టిన కాళోజీ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

కాళోజీ నారాయణరావు తెలంగాణ భాషకు పట్టం కట్టారని, ఆయన పట్టం కట్టడం ద్వారా తెలంగాణ సంస్కృతిని పరిరక్షించాడని సారంగపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లలిత అన్నారు. సోమవారం పాఠశాలలో జరిగిన కాళోజీ జయంతి సందర్భంగా నిర్వహించిన తెలంగాణ భాష దినోత్సవం.. కాళోజీ కవిత్వ మధురిమలు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రజల నాలుకపై సొగసైన పదాలతో, ప్రజల నిత్యజీవితంలో ప్రతిబింబించే పలుకుబడులతో కాళోజీ రచనలు సాగాయని, ఆయన రచించిన నా గొడవ అందుకు ఎదురులేని నిదర్శనం అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు సంధ్య, రూప, శ్రావణి, లక్ష్మి, అదిబా కాళోజి కవితలను చదివి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు గణపురం దేవేందర్, ఎస్. గంగాధర్, డాక్టర్ సల్లా సత్యనారాయణ కాళోజి జీవిత విశేషాలను, తెలంగాణ ఉద్యమ జ్ఞాపకాలను, వివరించారు. అనంతరం కాళోజీ కవితలను పఠించిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నూతన కార్యవర్గం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని సోమవారం ప్రకటించారు. జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి వసతి గృహంలో సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కోఆర్డినేటర్ వరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు వినయ్ కుమార్ ఆదేశాల మేరకు నూతన కార్యవర్గాన్ని నియామకం చేసినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా బొంద రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా గొర్రె ప్రభాకర్, గౌరవ అధ్యక్షులుగా బట్టెంకి బాలరాజు, కార్యనిర్వాహక అధ్యక్షులుగా చింతల గంగాధర్, జిల్లా కార్యదర్శిగా గౌడి నర్సింలు ఉపాధ్యక్షులుగా శ్రావణ్ కుమార్, పరశురాం కోశాధికారిగా హరిలాల్, జిల్లా నుండి రాష్ట్ర కమిటీ ప్రతినిధిగా జంగం శ్రీశైలం తదితరులను నియామకం చేసినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మైసయ్య, జిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్ పేర్కొన్నారు.

## భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలి

### ఏ ఐ కే ఎమ్ ఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఇటీవల తుఫాను భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని సాయినగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లావ్యాప్తంగా 1500 ఎకరాలలో వరి, సోయా, మక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయని ఆయన అన్నారు. దీనితోపాటు 100 కు పైగా ఇండ్లు దెబ్బతిన్నాయని, 50 చోట్ల ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రోడ్లు దెబ్బతిన్నాయని వార్తలు వస్తున్నాయని భూమయ్య అన్నారు. వ్యవసాయ రెవెన్యూ ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి సమగ్రమైన నివేదికను ప్రభుత్వానికి అందించి బాధితులకు తగిన పరిహారం అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ భారీ వర్షాల వల్ల ఇండ్లు కూలిపోయిన పేదలకు నిత్యావసర సరుకులు అందించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గౌడ్, పర్వయ్య, విట్టల్ మర్ప్డు, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఏనలేనిది.. కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

విద్యార్థుల జీవితాలను ఉత్తమంగా తీర్చిదిద్దడమే కాకుండా సమాజంలో పోషిస్తున్న ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. సోమవారం బాన్సువాడ పట్టణంలోని రెడ్డి సంఘంలో ఏర్పాటుచేసిన గురుపూజోత్సవ కార్యక్రమానికి ఆయన స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసమే అనునిత్యం ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్నామని, నియోజకవర్గ సంక్షేమ విషయంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డితోకలిసిపనిచేస్తున్నమన్నారు. ప్రతి మంచి జీవితంలో గురువుకు ప్రత్యేక స్థానం ఉంటుందని గురువు నేర్పిన విద్య సమాజంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంతో పాటు ఉన్నత స్థానానికి ఎదిగేలా కృషి చేయడంలో గురువుల పాత్ర ఎనలేనిదన్నారు. గురుపూజోత్సవం రోజున గురువులను పూజించడం మనందరి బాధ్యత అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయడమే కాకుండా ప్రభుత్వ పాఠశాల బలోపేతం కోసం అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలలను బాగు చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖలేఖ్ , అంజి రెడ్డి , సొసైటీ అధ్యక్షులు కృష్ణ రెడ్డి , ఎజాస్ ,మజీద్ , బాబా అలీమొద్దీన్ , హకీమ్ ,రఫీ , మోతి లాల్ , నర్సన్న , ఎం ఈ ఓ నాగేశ్వర్ రావు ,ప్రధానోపాయ ధ్యాయులు , తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయిని కలిసిన నూతన రేషన్ డీలర్లు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయిని సోమవారం కలిసిన నూతన రేషన్ డీలర్లు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాత పరీక్ష రాసి నెల రోజులు దాటిన. ఎంపికైన 28 మంది అభ్యర్థులకు వెంటనే ఆర్డర్ కాపీ లు ఇచ్చి షాపులను కేటాయించాలని వారు కోరారు .ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే నెలలో ఇంచార్జ్ రేషన్ షాపులను ఎంపికైన అభ్యర్థులకు కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## కాళోజీ నారాయణరావు ఆచరించిన జీవితం స్ఫూర్తిదాయకం

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్



టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

ప్రజా కవి కాళోజీ నారాయణరావు చేసిన రచనలు, ఆచరించిన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో కాళోజి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనలో ఎదుర్కొంటున్న సమస్యలపై తన రచనల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేశారని తెలిపారు. కత్తి కన్నా కలం గొప్పదని, ఒక అక్షరం లక్షల మందిని కదిలిస్తుందని తన రచనల ద్వారా నిరూపించారని, పుట్టుక నీది చావు నీది బతుకంతా దేశానిది అని నినదించి, యువతలో స్ఫూర్తి నింపారని అన్నారు. కాళోజి చూపిన మార్గం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ నంబర్ కాలువకు గండి


టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ మండలంలో ఇటీవల కురిసిన వర్షాల వల నిజాంసాగర్ ప్రధాన కాలువ నీటిని విడుదల చేశారు. పదవ నంబర్ డిస్ట్రిబ్యూటర్ కాలువకు గండి పడటంతో బీడీ వర్కర్స్ కాలనీ కి వెళ్లి కాల్వట్లు వద్ద భారీగా వరద నీరు రావడంతో కల్వర్ పూర్తిగా కూలిపోయే ప్రమాదం ఉంది. అధికారులు కాల్వను వెంటనే మరమత్తు చేయించాలని కాలనీవాసులు కోరుతున్నారు. లేనియెడల భవిష్యత్తులో భారీ ప్రమాదం చోటుచేసుకునే అవకాశం ఉంటుంది.

## మహేష్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకం కలిసి సన్మానించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



శ్రీ ఏనుగు రవీందర్ రెడ్డి (బా న్సు వాడ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్) మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సోమవారం కొత్తగా ఎన్నికైన టిపిసిసి ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ని హైదరాబాదులోనిఆయన అధికార నివాసంలోమర్యాదపూర్వకంగా కలిసిన బోర్ల గ్రామఎక్స్ ఎంపీటీసీలు శ్రావణి దేవేందర్ రెడ్డి , మన్నేవిట్టల్ , బోర్లంగ్రామ కాంగ్రెస్సీ నియర్నాయకులు. తర్వాత కొత్తగా ఎన్నికైనటువంటి టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ కి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోర్లంమాజీ ఎంపీటీసీ సభ్యురాలు శ్రావణి దేవేందర్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ సభ్యుడు మన్నె విట్టల్ , పట్లోళ్ల దేవేందర్ రెడ్డి (డివిజన్ ఉద్యమపురం సలహాదారు బాన్సువాడ),మాజీవార్డ్ సభ్యులు ఎర్రోళ్ల సాయిలు, మజీద్ కమిటీ సదర్ హర్షద్ ఖాన్ , మాజీ సదర్ దడిగి హైమద్ , మందకాశీరాం, గుజ్జరిరంజిత్కుమార్ ,బాన్సువాడ నియోజకవర్గ సీని యర్ కాంగ్రెస్ నాయకులు అన్ని మండలాల ముఖ్య నాయకులు, తదితరులు, పాల్గొనడం జరిగింది.





## గురువే ప్రత్యక్ష దైవం..ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ

సమాజంలో గురువే ప్రత్యక్ష దైవమని... గురువును పూజిస్తే ఆ భగవంతుని పూజించినట్లేనని వ్యవసాయ సలహాదారులు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బాన్సువాడ పట్టణంలోని రెడ్డి సంఘం ఆవరణలో బాన్సువాడ, నసురుల్లాబాద్, బీర్కూర్, మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారం 2024 మహోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు . విద్యార్థులు గురువులు చెప్పినట్లు నడుచుకుంటే ఏదైనా సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, ఎంఈఓ నాగేశ్వరరావు, పిఆర్టియు జిల్లా కార్యదర్శి కుశాల్, నాయకులు నార్ల సురేష్, కృష్ణారెడ్డి, ఎజాస్ ,తోపాటు మూడు మండలాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్న అయ్యల సంతోష్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ

బాన్సువాడ ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బాన్సువాడ గ్రామీణ మండలం బొర్లం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న అయ్యల సంతోష్ కుమార్ సోమవారం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధ్యత మరింతగా పెరిగిందని, తన శాయశక్తుల, శతవిధాల కృషిచేసి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి తన వంతు ఎనలేని కృషి చేస్తానని తెలిపారు. తనకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తాను చేసిన సమాజ నిస్వార్థ సేవకు ఫలితం దక్కిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

## స్వర్గీయులైన జర్నలిస్టు ఫ్యామిలీకి ఆర్థిక సహాయం



టైమ్స్ ఆఫ్ వార్త-పిట్లం

జవహర్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ, మీడియా అకాడమీ సంక్షేమా నిధి నుండి చెక్కు అందజేత పిట్లం మండల కేంద్రానికి చెందిన మండలి ప్రశాంత్ కుటుంబ సభ్యులకు ఆదివారం నాడు రవీంద్రభారతి లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బీసీ వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా లక్ష రూపాయల చెక్కుని మండలి లక్ష్మికి అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే నెల నుండి రూ.3000లు పెన్షన్ కుటుంబం లో ఇద్దరు పిల్లలు ఉన్నట్లయితే 1వ తరగతి నుండి 10 వ తరగతి వరకు ప్రతి నెల వెయ్యి రూపాయల చొప్పున ట్యూషన్ ఫీజు కూడా మంజూరు అయిందని తెలిపారు.

## భువనగిరిలో విఘ్నేశ్వరునికి ఘనంగా పూజలు

### అన్నదాన కార్యక్రమాలు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



యాదద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటుచేసిన విగ్నేశ్వరుడి విగ్రహాలకు భక్తులు భత్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే ప్రతి పండుగలలో భగవంతుడు మహత్తర శక్తిని ఇవ్వడంతో ముఖ్యంగా పూజలు నిర్వహించడమే గాక పేదలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా భువనగిరి పట్టణ భజరంగ్ వ్యాయాంశాల కమిటీ ఆధ్వర్యంలో గణనాథుడికి పూజలు నిర్వహించి వందలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల వద్ద ఏర్పాటుచేసిన విగ్నేశ్వరుడికి భక్తులు భక్తిశ్రద్ధలతో నవరాత్రులు పూజలు నిర్వహించాలని కోరారు. కాలుష్య నివారణ కోసం మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పూజలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భజరంగ్దళ్ వ్యాంశాల కమిటీ గౌరవ అధ్యక్షులు గోరింకల శివశంకర్, కమిటీ సభ్యులు ముత్యాల లక్ష్మీనారాయణ, సరగడ రాములు సీతారాం రెడ్డి రంగాకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి నజీర్, రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్,సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి వాజిద్, అమర్, గోమారు ఎల్లారెడ్డి కరణ్, భాస్కర్, వెంకటేష్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

35 వార్డులలో బోనగిరి పట్టణంలో బజరంగ్ వ్యాయాంశాల యందు సందర్భంగా ఈరోజు గంజు ఏరియాలో అన్నదాన కార్యక్రమం బజరంగ్ వ్యాయాంశాల ఆధ్వర్యంలో జరిగింది విగ్నేశ్వరుని పూజలు అందుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులు గోరింకల శివశంకర్ ముత్యాల లక్ష్మీనారాయణ సరగడ్డ రాము సరగడ సీతారాం రెడ్డి రంగా కృష్ణ ఎండీ నజీర్. ఎండీ వాజీద్.పిట్టల బాలరాజ్ సరగడ్డ అమర్ గోమారు ఎల్లారెడ్డి సరగడ్డ కరణ్ భాస్కర్ వెంకటేష్ ఆంజనేయులు అన్నదాన కార్యక్రమం భాస్కర్ శ్రీకాంత్ అన్నదాన కార్యక్రమం జరిగింది.

## ప్రభుత్వం మత్స్యకారులకు చేపపిల్లలను పంపిణి చేయాలి

### చేపలే మత్స్యకారుల జీవితాలకు ఆధారం

### ఇల్లంద మత్స్యశాఖ అధ్యక్షుడు సుంకరి స్వామి



టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట



తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారులకు చేపపిల్లలను పంపిణీ చేసి, మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలని ఇల్లంద మత్స్యశాఖ అధ్యక్షుడు సుంకరి స్వామి ప్రభుత్వాన్ని కోరారు. మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కావాలంటే వారికి చేపల పెంపకం కీలకం అని అన్నారు. సోమవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని కదారిగూడెం చెరువు, కమ్మంకుంట, తెట్టేకుంట, రాయికుంట, శనిగల కుంట, కోమటికుంటలలో సుమారు 5 లక్షల చేప పిల్లలను ముదిరాజ్ కుల సంఘం సభ్యుల ఆధ్వర్యంలో మత్స్యశాఖ అధ్యక్షుడు సుంకరి స్వామి కమిటీ సభ్యులతో కలిసి వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అప్పు చేసిన డబ్బులతో చేపపిల్లలను పక్క రాష్ట్రాల నుండి తెచ్చి, పెంచే స్తోమత మత్స్యకారులకు లేదు. చేపపిల్లల రవాణా ఖర్చులు అదనంగా మరో భారంగా మారాయి. అందుకు ప్రభుత్వం మా ఇబ్బందులను గుర్తించి, వంద శాతం సబ్సిడీతో ఉచితంగా చేప పిల్లలను లేదా నగదు బదలీనీ రాష్ట్ర ప్రభుత్వం పంపిణి చేసి మత్స్యకారులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘం పెద్దలు పిట్టల భాస్కర్, పిట్టల కుమారస్వామి, కొండ ఉప్పాలయ్య, కమిటీ సభ్యులు మట్టేపెల్లి సుభాష్, సంగినేని బీంరాజ్, సుంకరి భిక్షపతి, పిట్టల ప్రభాకర్, పరపతి సంఘం



అధ్యక్షుడు పందుగ బాబు, సభ్యులు సాంబయ్య, ప్రశాంత్, రంజిత్, బాబు, సుధాకర్, వీరాస్వామి, బొమ్మేర స్వామి, సదానందం, పిట్టల రాజు, సోడెం నాగయ్య, శీను, కొండ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి డివిజన్‌లో రోడ్లు డ్రైనేజీ, మంచినీటి పైపులైన్ల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణారావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి డివిజన్‌లోని ప్రకాష్ నగర్ డబల్ రోడ్డు, హెచ్ఎల్ కాలనీ, వైష్ణవి నగర్, అమూల్య చౌరస్తా, సాయిబాబా నగర్ లలో కొత్త రోడ్లు డ్రైనేజీ, మంచినీటి పైపులైన్లు పనులను కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు, స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వీలైనంత త్వరగా ఈ పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్, ప్రభాకర్ , ఇంజినీరింగ్ అధికారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ వెల్ఫేర్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన శేరి సతీష్ రెడ్డి..

### పార్టీలో కష్టపడిన వారికి పదవులు వరిస్తాయని మరోసారి రుజువు చేసిన సిఎం రేవంత్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్ బీసీ వెల్ఫేర్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన గోపిశెట్టి నిరంజన్ ను మర్యాదపూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది కూకట్పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి,సంజీవరావు, రేష్మ అరవింద్ రెడ్డి, ఫణీంద్ర కుమార్, లుంగీ రాజు, రాజుముదిరాజ్, శేషగిరిరావు, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట గొప్ప వరం

### రూ.2 లక్షల ఎల్ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కృష్ణారావు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాలాజీనగర్ డివిజన్, రాఘవేంద్ర నగర్ కు చెందిన జి.ప్రమీల కు సియం. రిలీఫ్ ఫండ్ ద్వారా ఎల్‌వోసి రూ.2 లక్షల చెక్కును కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## ఆ గణనాధుని కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి

### గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న బండి రమేష్, జీవిఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కూకట్ పల్లి నియోజక వర్గంలోని కూకట్పల్లి డివిజన్ కొమ్మని గడ్డలోని శ్రీ నల్లపోచమ్మ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకొని అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కూకట్‌పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు...

## వినాయక నగర్‌లో గణనాథుని దర్శించుకున్న బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



బాలానగర్ డివిజన్ పరిధిలో వినాయక నగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో గణనాథుని దర్శించుకున్న బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో వినాయక్ నగర్ అసోసియేషన్ అధ్యక్షులు సిద్ధిరాములు బీఆర్ ఎస్ పార్టీ నాయకులు రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్, గంగోని చంద్రశేఖర్ తోపాటు అసోసియేషన్ సభ్యులు సందీప్, రిషి యాదవ్, శ్రావణ్, నరేష్, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# గంగమ్మ ఒడికి చేరుకున్న గణపయ్య

## ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కార్యాలయంలో ఘనంగా పూజలు

### అందుకున్న గణనాథుడు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడు ముచ్చటగా మూడు రోజులపాటు భక్తుల చేత విశేష పూజలు అందుకొని సోమవారం గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. గణపతి నిమజ్జనోత్సవం సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు పర్వతం శ్రీనివాస చారి ఆధ్వర్యంలో ఘనపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడకు విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ లడ్డు ప్రసాదం వేలం పాటలో పోలోజు జగదీశ్వరి అనే విశ్వబ్రాహ్మణ సంఘం మహిళా నాయకురాలు రూ.6100లకు వేలం పాటలో లడ్డూను దక్కించుకున్నారు. అనంతరం నియోజకవర్గం గౌరవాధ్యక్షులు నాగోజు రామాచారి,ప్రధాన కార్యదర్శి ఆందోజు



శ్రీనివాస చారి, కోశాధికారి పోలోజు రమేష్ చారి, ప్రచార కార్యదర్శి దార్ల శ్రీనివాస చారి గణపయ్యను భక్తిశ్రద్ధలతో నినదీస్తూ ఊరేగింపుగా మనసురాబాద్ పెద్ద చెరువులోని గంగమ్మ ఒడిలోకి సాగనంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు పర్వతం వాణి, ప్రకృతాంబ, కృష్ణమాచారి, విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నాయకులు ఆందోజు దయానంద చారి, బాల బ్రహ్మచారి,మల్లోజు నరేష్ చారి, సింహాద్రి చారి, పాండురంగ చారి, శివ చారి తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (10-09-2024)MAADD_times of varha main (13-2).qxd 9/10/2024 6:23 AM Page 7





## వెయ్యి దీపాలతో లంబోధర గణపతికి ప్రత్యేక పూజలు

### అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు

### అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ...



టైమ్స్‌ఆఫ్ వార్త - వర్ధన్నపేట:



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం లంబోధర మహా గణపతికి వెయ్యి ఒక్క (1001) దీపాలతో దీపారాధన కార్యక్రమం కన్నులపండువగా ఘనంగా నిర్వహించారు. వెయ్యి దీపాల కాంతులలో గణపతి దేవుడు ప్రత్యేక పూజలు అందుకున్నాడు. దీపాల అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారనీ నిర్వాహకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, యువతులు, యువజన సంఘం భాద్యులు జోగుల సంపత్, తాండ్ర రాజశేఖర్, మైదం వెంకటేష్, మంద శ్రీకాంత్, పొన్నాల నాగరాజు, తుల్లా శ్రావణ్, తుల్లా సంతు, చిన్నపెల్లి శ్రీకాంత్, జోగుల సాయికుమార్, అరవింద్, శేషి, తాండ్ర రాకేష్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు జరుపుకోవాలి

- పోలీసు అవగాహన సదస్సులో పలు సూచనలు..
- ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి
- పార్టీలకతీతంగా శాంతియుత వాతవరణంలో ఉత్సవాలను జరుపుకోవాలి
- అవాచనీయ సంఘటనలు జరిగిన చట్టపరమైన చర్యలు తప్పవు

సీఐ రాగువిర్ రెడ్డి, ఎస్సై ఐలయ్య

టైమ్స్‌ఆఫ్ వార్త - నాగారం




శాంతి, సామరస్యానికి మనం పాటుపడాలి,సోదరభావంతో అందరూ కలిసి మెలిసి ఉత్సవాలను జరుపుకోవాలని రఘు వీర్ రెడ్డి తెలిపారు. నేడు నాగారం పోలీస్ ఆధ్వర్యంలో నాగారం మండల కేంద్రంలోని పనిగిరి ఆనంద్ గార్డెన్‌లొ గణేష్ ఉత్సవాల నిర్వాహణ కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగారం సీఐ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ఠమైన పోలీసు భద్రత ఉంటుంది. ఉత్సవాలు భక్తి భావంతో జరుపుకోవాలని తెలిపారు. మండపాల వద్ద కమిటీ సభ్యులు అందుబాటులో ఉండాలి. ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరిగిన అనుమతి అర్జీదారులు, ఉత్సవకమిటీ సభ్యులే బాధ్యత వహించాలన్నారు. మడపాల ఏర్పాటుకు నాణ్యమైన సామాగ్రి ఉపయోగించాలి, విద్యుత్ వైర్లు బాగుండాలి. మండపాలు రోడ్లపై ఏర్పాటు చేయవద్దు. ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దు. డీజేలకు, బాణాసంచాకు అనుమతి లేదు. నిబంధనలు పాటించాలనీ తెలిపారు. సుప్రీం కోర్టు నిబంధన ప్రకారమే ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. ప్రతిరోజు రాత్రి 10 గంటల వరకే గణేష్ మండపాల వద్ద పూజా , సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు ఎలాంటి అవాంఛ నియ సంఘటనలు జరగకుండా కార్యక్రమం నిర్వహించుకోవాలని సూచించారు. మతసామరాస్యాన్ని రెచ్చగొట్టే విధంగా ఎవరు కూడా ప్రవర్తించరాదని చెప్పారు శాంతి భద్రతలకు బగ్గం కలిగిస్తే చట్ట పరమైన చర్య తీసుకుంటామన్నారు నిమజ్జనం రోజున ఉదయం వేళలో నిమజ్జనా కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బ్రహ్మయ్య ఎంపీడీవో శ్రీనివాస్ ఎస్సై ఐలయ్య మరియు పోలీసు సిబ్బంది వినాయక మండపాల నిర్వాహకులు ప్రజాప్రతినిధలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాకవి కాళోజి నారాయణరావుకు ప్రజా సంఘాల ఘన నివాళి



టైమ్స్‌ఆఫ్ వార్త - వర్ధన్నపేట:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజి నారాయణరావు 110వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, జాతీయ యువజన అవార్డు గ్రహీత వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు జక్కి శ్రీకాంత్ పాల్గొని, మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు ప్రజా గొంతుకై, ప్రశ్నించే తత్వంతో తెలంగాణ స్వరాష్ట్రం కోసం తన రచనలతో, నవలలతో సమాజాన్ని చైతన్య పరుస్తూ స్ఫూర్తిదాయకంగా తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపించిన మహాకవి కాలోజి నారాయణరావు. ఆయన ఆశయాలను తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మానంలో భాగం పంచుకొని కాళోజి ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకుపోవాలని అన్నారు. కాలోజి నారాయణరావు సూచించిన మార్గ లక్షణాలను అవలంబించాలని అన్నారు. కాళోజి చెప్పిన మాటలను స్మరించుకొని ఆయన ఆశయాలను కొనసాగించే దిశగా ప్రభుత్వం ప్రయాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు కంచర్ల మహేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిమిరెడ్డి రామచందర్ రెడ్డి, ప్రజాసంఘ నాయకులు మామిండ్ల చెన్నయ్య, పేదజన భూసాధన కమిటీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మరిపట్ల అంజయ్య, బరిగల డానియల్, అబిడి సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ మావో పోరాటా స్ఫూర్తితో ఉద్యమించండి

### సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి



టైమ్స్‌ఆఫ్ వార్త-వరంగల్:

తాడిత, పీడిత ప్రజలంతా కామ్రేడ్ మావో పోరాట స్ఫూర్తితో ఉద్యమించి, దేశంలో నూతన ప్రజాతంత్ర విప్లవాన్ని సాధించుకోవాలని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి పిలుపునిచ్చారు. సోమవారం హన్మకొండలోని బస్టాండ్ సెంటర్ లో మార్క్సిస్ట్ మహొపాధ్యాయులు, చైనా విప్లవ రథసారధి కామ్రేడ్ మావో 48వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిర్ర సూరి మాట్లాడుతూ దేశంలోని ఏడు దశాబ్దాల పార్లమెంటరీ పాలనలో ప్రభుత్వాలు ప్రజలకు కనీసం ఉచితంగా నాణ్యమైన విద్య, వైద్యం అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయకుండా, ఆదాని, అంబానీ, టాటా, బిర్లా లాంటి పెట్టుబడి దారుల ఆర్థిక దోపిడికి వత్తాసు పలుకుతున్నారని అన్నారు. ప్రభుత్వా లు అసెంబ్లీలో, పార్లమెంట్లలో చేసే చట్టాలు సంస్కరణలు దేశ ప్రజలను పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావుల నుండి బయట పడేయలేక పోతున్నాయని, ప్రజల కనీస మౌలిక సమస్యలు తీర్చలేక పోయాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సంఘటితంగా పోరాడాలని, చైనాలో మావో నిర్వహించిన తరహాలో దేశంలో పోరాటాలను నిర్వహించి, అసమానతలు లేని సమ సమాజాన్ని స్థాపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు అర్షం అశోక్, మైదం పాణి, శంకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా వందమంది ఉపాధ్యాయులను సన్మానించిన ఇంచార్జి బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా కూకట్పల్లి ప్రభుత్వ పాఠశాలలో వందమంది ఉపాధ్యాయులను సన్మానించిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ చదువుతో నే సమాజంలో మార్పు సాధ్యమని తల్లిదండ్రుల తర్వాత గురువే స్థానమని అలాగే గురువులను గౌరవించుకోవడం మన సంప్రదాయం బండి రమేష్ అన్నారు. టీచర్స్ డే, పురస్కరించుకొని సోమవారం కూకట్పల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కూకట్పల్లి మండల పరిధిలోని 100 మంది ఉపాధ్యాయులను ఎప్పుడు శ్రీకాంత్ పటేల్ ఆధ్వర్యంలో బండి రమేష్ ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ మన ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యకు వైద్యానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం కేటాయించినా 10 కోట్ల నిధుల్లో రెండు కోట్ల రూ.30 లక్షలు పాఠశాల సౌకర్యాలకు ఏర్పట్ల కోసం కేటాయించడం జరిగింది అన్నారు. కూకట్పల్లి మండల పరిధిలోని పలు స్కూళ్లలో సౌకర్యాలను, ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రమేష్ దృష్టికి తీసుకువచ్చారు తక్షణమే స్పందించి ఆయన ప్రత్యేక నిధులు కేటాయిస్తామని తెలియజేశారు అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పుష్పా రెడ్డి, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య ,మేకల రమేష్, శివ చౌదరి ,బచ్చు మల్లీ, అరుణ్ ,జ్యోతి ,కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు...

## తుంగతుర్తి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల కొరత

### మధ్యాహ్నం రెండు దాటితే ఒక్క డాక్టర్ కూడా అందుబాటులో ఉండరు

### రాత్రి సమయంలో పాము తేలు కరిచిన యాక్సిడెంట్ అయిన ప్రజల ప్రాణాలు గాలికె

### మల్లెపాక సాయిబాబు బిజెపి సూర్యాపేట జిల్లా కార్యదర్శి

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతారాజు వెంకన్న)



తుంగతుర్తి మండల కేంద్రంలో గవర్నమెంట్ హాస్పిటల్ లో డాక్టర్ల కొరత వల్ల తుంగతుర్తి ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారు, వర్షాల కారణంగా వస్తున్నటు వంటి సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, టైఫాడు. లాంటి వ్యాధుల బారి నుండి రక్షించడానికి అందుబాటులో డాక్టర్లు లేక కేవలం ఆయుష్ డాక్టర్ మాత్రమే ఉండడం చేత వందలాది పేషెంట్లు రావడం జరుగుతుంది. కానీ వైద్యులు ఒక్కరే ఉండడం వైద్యులను నియమించడంలో తుంగతుర్తి ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయడం అనేది తీవ్ర అన్యాయం, ఇక్కడ అత్యవసర సమయంలో పాములు కరిచిన యాక్సిడెంట్ అయిన కేవలం నర్సులు వైద్యం చేసే పరిస్థితి ఉంది వారు కూడా డాక్టర్ లేదని చెబితే ఏ హాస్పిటల్‌కి వెళ్ళిన రూ.40-50 వేల ఆర్థిక భారంగా మారుతుంది. కాబట్టి దయచేసి 100 పడకల హాస్పిటల్ ను వెంటనే పూర్తి చేసి వైద్యులను నియమించి వైద్య సదుపాయాలను కల్పించి ప్రజలకు వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని భారత జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది.

## పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నియాకంపట్ల హర్షం

### మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండగాని సుధాకర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతురాజు వెంకన్న)



కాంగ్రెస్ పార్టీకి వీర విధేయుడుగా ఉంటున్న బీసీ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ శాసనమండలి సభ్యుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను తెలంగాణ పిసిసి అధ్యక్షుడి గా నియమిం చడం పట్ల తుంగతుర్తి మండల నాయకులు గుండగాని సుధాకర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ అభివృద్ధికి నిరంతరం చిత్తశుద్ధితో పనిచేసే మహేష్ కుమార్ గౌడ్ విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీలో వివిధ హొదాల్లో పనిచేసి అంచలంచెలుగా ఎదుగుతూ వచ్చిన మహేష్ కుమార్ గౌడ్ ను పిసిసి అధ్యక్షుడిగా నియ మించడంతో కష్టపడి పనిచేసే కార్య కర్తలకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం దక్కుతుందని మరో మారు స్పష్టం చేసిందన్నారు.సబ్బండ వర్గాల సంక్షేమానికి పెద్ద పీట వేసి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ పిసిసి అధ్యక్షుడుగా మహేష్ కుమార్ గౌడ్ నియమించి బడుగు బలహీన వర్గాలకు బాసట గా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ల సమిష్టి నాయకత్వం లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా ఎదుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగిస్తుందన్నారు. అదేవిధంగా తెలంగాణ వ్యవసాయ కమిషన్ చైర్మన్ గా నియమితులైన కోదండరెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, విద్యాకమిషన్ చైర్మన్ గా నియమితులైన ఆకునూరి మురళి లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేతన్నలకు రూ.30 కోట్ల రుణమాఫీ

(మొదటి పేజీ తరువాయి)..

ప్రాతిపదికన ఏర్పాటు చేశాం” అని సీఎం అన్నారు. ఐఐహెచ్‌టీలో ఏటా 60 మంది విద్యార్థులకు శిక్షణ అందిస్తామని చెప్పారు. ఈ ఏడాదికి గానూ తెలుగు యూనివర్సిటీలో ఏర్పాటు చేస్తున్నామనీ,. వచ్చే ఏడాది నుంచి ఫోర్త్ సిటీలో ఏర్పాటు చేసే స్కిల్ యూనివర్సిటీలో ఐఐహెచ్‌టీకి సొంత భవనం ఉండేలా చర్యలు తీసుకుంటామని రేవంత్ తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి చిత్తశుద్ధితో పని చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును ఈ ఇనిస్టిట్యూట్‌కు పెడుతున్నట్టు ప్రకటించారు. చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ నేతన్నలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యల్ని పరిష్కరించి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. చేనేత ఉత్పత్తులకు మార్కెట్లో వస్తున్న అనుకరణల బెడద నుంచి కాపాడేందుకు ట్రేడ్ మార్క్ కోసం ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ మినరల్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరావత్ అనిల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేనేత వర్గానికి చేసిందేమి లేదని విమర్శించారు. వారి హయాంలో రైతులు, చేనేతలు ఆత్మహత్యలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. అధికారం కోల్పోగానే శవరాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. చేనేత పొదుపు లబ్ధిదారులకు, కుటుంబ పెద్దను కోల్పోయిన నామినీలకు ఈ సందర్భంగా సీఎం చెక్కులను అందించారు. అంతకు ముందు చేనేత అభయహస్తం లోగో వర్చువల్‌గా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ విజయలక్ష్మి, నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్, చేనేత, జౌళి శాఖ కమిషనర్ శైలజా రామయ్యర్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

### కొండా లక్ష్మణ్‌ది త్యాగమయితే..కొందరిది భోగం

”1969 తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్రం వచ్చే వరకూ పదవులను చేపట్టనని ఎమ్మెల్యేగా, మంత్రిగా రాజీనామా చేశారు. చివరి వరకు ఆ మాటకు కట్టుబడి ఉన్నారు. తెలంగాణ ఉద్యమంలో నీలువ నీడ లేని కేసీఆర్‌కు జలదృశ్యం ఇచ్చి అండగా ఉంటే, అదే కేసీఆర్ ఆయనకు నిలువ నీడ లేకుండా చేశారు. తెలంగాణ కోసం పదవిని తృణప్రాయంగా వదిలేసిన బాపూజీది అసలు సిసలైన త్యాగం” అని రేవంత్ అన్నారు. అలాంటిది నేడేమో కొందరు రాజీనామాలు చేయటం, ఎలక్షన్లు తేవటం, కలెక్షన్లు చేసుకోవడం త్యాగమని చెప్పుకుంటున్నారని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఉద్యమం ముసుగులో ఫాం హౌజ్‌లు, బంగ్లాలు సంపాదించుకున్నారని విమర్శలు గుప్పించారు. తెలంగాణ సమాజం ఇదంతా గమనిస్తున్నదని హెచ్చరించారు.

### మహిళా శక్తికి ప్రతీక చాకలి ఐలమ్మ : సీఎం రేవంత్‌రెడ్డి

తెలంగాణ తొలి భూపోరాటానికి నాంది పలికిన వీరమాట చాకలి ఐలమ్మ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆమె వర్ధంతి సందర్భంగా ఆయన నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆమె కనబరిచిన ధైర్య సాహసాలను సీఎం ఈ సందర్భంగా స్మరించుకున్నారు.